
విశాలాంధ్ర
శ్రీకాకుళం
మంగళవారం 16, సెప్టెంబర్ 2025

జిల్లా పర్యావరణం చైర్మన్ గా అత్యుత్తమ సేవలు అందించాలి

- కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: జిల్లాను ప్రగతిపథంలో నడిపిస్తూ, పర్యావరణం చైర్మన్ గా, అత్యుత్తమ పర్యావరణ సేవలు అందించాలని కేంద్ర పౌరవిమానాయ శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. స్థానిక ఎంపీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కేంద్ర మం త్రి మాట్లాడుతూ లయన్స్ క్లబ్ అంతర్జాతీయ సంస్థలో, శ్రీకాకుళం జిల్లా నుండి నూతనంగా ఎన్విరాన్మెంట్ చైర్మన్ గా నియమితులైన లయన్ పొన్నాడ రవి కుమార్ కు అభినందనలని, ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ బాధ్యతలపై ఎంపీ పలు సలహాలు, సూచనలను అందిస్తూ, పర్యావరణ పరిరక్షణ కోసం నా పూర్తి సహాయ, సహకారాలందిస్తామన్నారు. జిల్లాను ప్రగతిపథంలో నడిపిస్తూ, వీలైనన్ని మొక్కలను నాటించి, పచ్చదనంతో పాటు, పర్యావరణ రహిత జిల్లాగా, అన్ని స్వచ్ఛంద సంస్థలను కలుపుకుంటూ ముందుండి నడిపించాలని, ఇందుకు అవసరమైన సహాయ, సహకారాలు ప్రభుత్వం నుండి కూడా పుష్కలంగా అందిస్తామని, సోమవావారం తెలిపారు. లయన్ పొన్నాడ రవి కుమార్ మాట్లాడుతూ ఎన్విరాన్మెంట్ చైర్మన్ గా నా మీద నమ్మకంతో లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ తరుపున, 10 జిల్లాల్లో ఉన్న, 72 క్లబ్ లకు బాధ్యతను అందించిన 316-ఏ జిల్లా గవర్నర్ లయన్ డా.సూర్యప్రకాష్ కు ప్రత్యేక ధన్యవాదాలన్నారు. మన సమాజం పై పర్యావరణాలు, ఆరోగ్యం మనందరినీ ప్రభావితం చేస్తాయని, రాబోయే తరాలకు స్థిరమైన భవిష్యత్తును స్థాపించడంలో సహాయపడటమే మా ముందున్న లక్ష్యమన్నారు. ప్లాస్టిక్ వాడకం తగ్గించడంలో లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ అధ్యక్షురాలు డా. వైడి. సింధూర బృందంతో ప్రత్యేక శ్రద్ధవహిస్తామన్నారు.

స్వీకరించే అర్జీలు త్వరితగతిన పరిష్కార చర్యలు చేపట్టాలి.: జిల్లా ఎస్పీ

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం: పబ్లిక్ గ్రీవెన్స్‌లో స్వీకరించే అర్జీలు త్వరితగతిన పరిష్కార చర్యలు చేపట్టి, సత్వరమే పిర్యాదు దారులకు న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ కె.వి. మహేశ్వర రెడ్డి వెల్లడించారు.సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా పిర్యాదులు స్వీకరణ (గ్రీవెన్స్) కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజలు నుంచి జిల్లా ఎస్పీ అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చిన అర్జీలను సత్వర పరిష్కారానికి పోలీసు అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల ప్రజలు కోసం సోమవారం నాడు నిర్వహించిన ప్రజా పిర్యాదులు స్వీకరణ కార్యక్రమంలో వచ్చిన 55 పిర్యాదు దారులు తమ వినతి పత్రాలను అందజేశారు. అర్జీలు స్వీకరించిన వినతలను జిల్లా ఎస్పి స్వయంగా పరిశీలించి, సానుకూలంగా స్పందించి వారి సమస్యలను అడిగి తెలుసుకుని సంబంధిత అధికారులతో తక్షణమే ఫోనులో మాట్లాడి త్వరితగతిన పరిష్కరించాలని అక్కడికక్కడే ఆదేశించారు.

ఉద్యోగ సర్వీసు గుర్తింపుగా ప్రసంశ

- జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం: ఉద్యోగ కాలంలో పోలీసు శాఖ, ప్రజలకు అందించిన సేవలకు గుర్తింపుగా ఉద్యోగ విరమణ పొందిన హెూంగార్డుకు జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డి, ప్రశంసా పత్రాన్ని అందజేసి హెూంగార్డు సేవలను కొనియాడారు. జిల్లా హెూంగార్డు విభాగము నకు చెంది, హెూంగార్డు విధు లు నిర్వర్తిస్తూ సోమవారం ఉద్యోగ విరమణ పొందుతున్న హెూంగార్డు జి. తిరుపతి రావును సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ చేతుల మీదగా దుశ్శాలువతో ఘనంగా సత్కరించి, జ్ఞాపిక అం దించి సర్వీస్ ప్రశంసా పత్రం ప్రధానం చేశారు. ఈ నేపధ్యంలో తక్షణ ఆర్థిక చేయూతగా ఐదు వేలు రూపాయలు నగదు చెక్కును జిల్లా ఎస్పీ అందజేసారు. ఈ కార్యక్రమంలో ఏవో సి హెచ్ గోపి నాథ్, ఆర్ఎస్ఐ వెంకట రమణ, కార్యాలయాల సిబ్బంది హార హర రావు ఉన్నారు.

ఘనంగా మోక్షగుండం విశ్వేశ్వరయ్య జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: తదేశాభివృద్ధిలో ఇంజనీర్ల పాత్ర కీలక మని మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. కాన్ఫెడరేషన్ ఆఫ్ లైసెన్స్ ఇంజనీర్స్, సర్వేయర్స్, ఆర్కిటెక్స్ శ్రీకాకుళం శాఖ ఆధ్వర్యంలో 58వ ఇంజనీర్ల దినోత్సవ వేడుకలను నగరంలోని అరసవల్లి ఎల్ఎన్ గ్రీన్స్ కన్వెన్షన్ హాల్లో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్మాన మాట్లాడుతూ దేశ నిర్మాణంలో సుప్రసిద్ధ ఇంజనీర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య ప్రముఖమైన పాత్ర పోషించారని, ఆయనను స్ఫూర్తిగా తీసుకొని ప్రస్తుత ఇంజనీర్లు అంతా పనిచేయాలన్నారు. మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి మాట్లాడుతూ ఏ రంగం అభివృద్ధి చెందాలన్నా నిర్మాణ రంగం పాత్రే కీలకమని, ఇందులో ఇంజనీర్లు పోషించిన పాత్ర అద్భుతమన్నారు. మున్సిపల్ మాజీ చైర్పర్సన్ ఎం. వి. పద్మావతి మాట్లాడుతూ ఏ రంగం అభివృద్ధి చెందాలన్నా ఇంజనీరింగ్ విభాగం పటిష్టంగా ఉండాలని, సమగ్ర అభివృద్ధిలో ప్రముఖులుగా నిలుస్తున్న ఇంజనీర్లందరికీ శుభాకాంక్షలు తెలుపుతున్నామన్నారు. క్రీడయి అధ్యక్ష కార్యదర్శులు పి. రమేష్ చక్రవర్తి, ఎం.అదీప్ రెడ్డి తదితరులు ప్రసంగించారు. ఇంజనీర్స్ అసోసియేషన్ రాష్ట్ర చైర్మన్ ముని శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో ఉపాధ్యక్షులు దుంగ సుధాకరరావు, డి.వి.రమణ, బి.వెంకటరమణ, సంతోష్కుమార్, ప్రధాన కార్యదర్శి ఎం.ఎస్.విజయకుమార్, టెక్నికల్ అడ్వయిజర్ ఎస్.రాష్ల, ట్రెజరర్ వి.పృథ్వీరాజ్, నిర్వాహక కార్యదర్శులు వై.రాజేష్, డి.వి.ఎస్. రమేష్, వై.జగదీష్, సంయుక్త కార్యదర్శులు కె. కృష్ణ. కె.దిలీప్కుమార్, వి.సంతోష్, పి.బాలచందర్, కార్యవర్గ సభ్యులు ఎం.రామారావు, బి.గిరిప్రసాద్, యు.శ్రీధర్, ఎల్.చంద్రయ్య, వై.ఉదయ్కుమార్, కె. మోహన్ కుమార్, కె.యోగార్జున, టి.పాండురంగారావు, ఏ.నాగరాజు, సి.హెచ్.లోకేష్ తదితరులు పాల్గొన్నారు. తొలుత అతిధులను ముని శ్రీనివాస్, దుంగ సుధాకర్ తో కూడిన ఇంజనీర్ల బృందం సత్కరించగా పలువురు ఇంజనీర్లను అతిధులు సత్కరించారు.

పాడి రైతు సంక్షేమానికి ప్రభుత్వం చేయూత

విశాలాంధ్ర-ఆమదాలవలస: పాడి రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే, పి యు సి చైర్మన్ కూన రవికుమార్ అన్నా రు. ఆమదాలవలస మండలంలో అక్కివరం, తోటాడ గ్రామాల్లో జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకంలో భాగంగా సోమ వారం పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకా కార్య క్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ పశువులకు వ్యాధులు రాకుండా ముందస్తుగా ప్రభుత్వం వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని అమలు చేస్తుందన్నారు. గ్రామా ల్లోని పాడి రైతులంతా ఈ ఉచిత కార్యక్రమాన్ని సద్వినియో గం చేసుకొని, పాడి పరిశ్రమ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ఇటీవల సబ్సిడీపై రైతులకు దాణా పంపిణీ చేయడం జరిగిందన్నారు. పాడి పరిశ్రమను అభివృద్ధి చేసేందుకు కూటమి ప్రభుత్వం రైతులకు ఆర్థిక చేయూతను ఇస్తుందన్నారు. రైతులు వ్యవసాయంతో పాటు పాడి పరిశ్రమను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. వైసిపి పాలన అంతా దోచుకోవడమే లక్ష్యంగా రైతుల పేరుతో పథకాలను ఏర్పాటు చేసి నిలువునా మోసం చేశారని ఆరో పించారు. రైతు సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ ఏడి జి.నారాయణరావు, సర్పంచ్ ప్రతినిధి గురుగుబెల్లి నీలా రావు, టిడిపి నాయకులు బెండి రాము, తాంద్ర హరి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులను బోధనేతర పనుల నుంచి తప్పించాలి

విశాలాంధ్ర-కవిటి: పలాస కేంద్రంగా సోమవారం యుటీఎఫ్ నాయకులు రణభేరి కార్యక్రమంను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులను బోధనేతర పనులు, ఆర్థిక బకాయిలు చెల్లించాలని నిరసన ప్రకటించారు. వారిపై పోలీసులు దారుణంగా ప్రవర్తించడం దారుణమని కవిటి యూటీఎఫ్ శాఖ నాయకులు అన్నారు. ప్రజాస్వామ్య బద్ధంగా నిరసన తెలిపితే వారిని పోలీస్టేషన్లో పెట్టి హింసించడం సరికాదని,మహిళా ఉపాధ్యాయినులను అలా చేయడం మంచి పద్ధతి కాదని ఖండించారు.ప్రభుత్వం మేల్కొని మాకు రావాల్సిన పీఆర్సీ మరియు బోధనేతర కార్యక్రమాలపై దృష్టి పెట్టాలని కోరారు.

ధర్మల్ పవర్ ప్లాంట్ పేరుతో బలవంతపు భూసేకరణ ఆపాలి

- గిరిజన గ్రామాల భూములను కార్పొరేట్ కంపెనీలకు కట్టపెట్టొద్దు
- రైతుల అనుమతులు లేకుండా డ్రోన్ సర్వేలు చేయడం అన్యాయం
- ఏఐవైఎఫ్ - గిరిజన సమాఖ్య నాయకులు డిమాండ్

విశాలాంధ్ర-సరుబుజ్జిలి: రాష్ట్ర ప్రభుత్వంధర్మల్ పవర్ ప్లాంట్ పేరుతో బలవంతపు భూ సేకరణ ఆపాలని, భూ సేకరణకు వ్యతిరేకంగా ఈ నెల 22న సరుబుజ్జిలి మండలం అద్దురిపేట జంక్షన్ వద్ద జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని ఏ.ఐ.వై.ఎఫ్. జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బి సంతోష్, కె. శ్రీనివాస్, గిరిజన సమాఖ్య నాయకులు సింహాచలం ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సరుబుజ్జిలి మండలం తహసిల్దార్ ఆఫీస్ వద్ద జరిగిన ధర్నా కార్యక్రమంలో వారు ప్రసంగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో 20 లక్షల ఎకరాలు భూమిని కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టడానికి పూనుకుందని, అందులో భాగంగానే శ్రీకాకుళం జిల్లాలో అటు కార్గో ఎయిర్పోర్ట్ పేరుతో, ఇటు పవర్ ప్లాంట్ పేరుతో పెద్ద ఎత్తున భూములు కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టడానికి పూనుకుంటుందని విమర్శించారు. రైతుల అనుమతులు లేకుండా రాష్ట్ర ప్రభుత్వం అక్రమంగా డ్రోన్ సర్వేలు చేయడం చట్ట వ్యతిరేకమైన చర్యని వారు విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం రహస్యంగా రైతులు భూములను సర్వే ఎందుకు చేస్తుందో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అభివృద్ధి పేరుతో ప్రజల భూములను కార్పొరేట్లకు అప్పగించడం మో సం కాదా ! అని రాష్ట్ర రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుని వారు ప్రశ్నించారు. థర్మల్ పవర్ ప్లాంట్ కడితే హిరమండలం రిజర్వాయర్ నుంచి నీరు తెస్తామని ప్రకటనలు చేస్తున్నారని హీరమండలం లో రిజర్వాయర్ లో నీరే లేకపోతే మీరు ఎక్కడి నుంచి తెస్తారని వారు ప్రశ్నించారు. నేరెడి వద్ద బ్యారేజ్ నిర్మాణం చేసి జిల్లాలో రెండు పంటలకు నీరు ఇస్తే రెండు పంటలు పండి సంవత్సరానికి 13వేల కోట్లు ఆదాయం వస్తుందని వారన్నారు. జిల్లా రైతుల భూములను దోపిడీ చేయడానికి పూనుకుంటున్నారని, అభివృద్ధి జరగాలంటే ఆమదాల వలస షుగర్ ఫ్యాక్టరీ తెరిపించాలని వారు డిమాండ్ చేశారు. అదికాకుండా బలవంతపు భూసేకరణ చేస్తే ప్రజలు ప్రతిఘటిస్తారని వారు హెచ్చరించారు. భూ దోపిడీకి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు ప్రజలు చేస్తారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.ఐ.వై.ఎఫ్. వసంత్, ధర్మారావు, సుబ్రహ్మ ణ్యం, కిషోర్, గిరిజన సమాఖ్య నాయకులు, గిరిజనులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల రక్షణ కోసం రణభేరి

రాష్ట్ర యుటీఎఫ్ అధ్యక్షులు ఎన్ వెంకటేశ్వర్లు అరెస్ట్
ప్రచార రణభేరి యాత్ర భగ్నం.. చేసిన పోలీసులు

విశాలాంధ్ర-వలాస: ప్రభుత్వ పాఠశాల రక్షణ ,విద్యార్థుల ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం రణభేరి ప్రచార జాతర కార్యక్రమం జరుగుతుందని యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్. వెంకటేశ్వర్లు తెలిపారు. సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా ఐదు కేంద్రాల్లో రణభేరి ప్రచార జాత కార్యక్రమం జరుగుతుందని, వలాస కేంద్రంలో బస్టాండ్ దగ్గర రణభేరి కార్యక్రమాన్ని డప్పు మోగించడం ద్వారా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎన్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రపంచ బ్యాంకు ఒప్పందంలో భాగంగా సాల్ట్ పథకాన్ని విద్యారంగంలో తీసుకువచ్చి పాఠశాల విద్యా వ్యవస్థను విచ్ఛిన్నం చేసిందని, అదే సాల్ట్ పథకాన్ని ప్రస్తుత తెలుగుదేశం కూటమి ప్రభుత్వం కూడా కొనసాగిస్తుందని విమర్శించారు. దీనివల్ల పాఠశాల ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు నాణ్యత ఎన్రోల్మెంట్ పెరగక పోగా తగ్గుదల కనిపిస్తుందని దీనికి కారణం ఉపాధ్యాయులు సరిగా బోధన చేయడం లేదని చెప్పడాన్ని యూటీఎఫ్ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని అన్నారు. పాఠశాలల ప్రారంభమైన యోగాంధ్ర పేరుతో వారం రోజులు ,మెగా పీటీఎం పేరుతో 15 రోజులు, కర్మయోగి యాప్ అప్లోడ్ చేసుకోవడం సమాచారాన్ని అధికారులకు పంపించటం తోటే పాఠశాల సమయం మొత్తం హరించబడుతుందని, పిల్లలకు నాణ్యమైన విద్య ఒక అక్షరం కూడా చెప్పే అవకాశం ఈ ప్రభుత్వం ఇవ్వటం లేదని విమర్శించారు .శాంతియుత వాతావరణంలో ర్యాలీ చేస్తున్న నాయకత్వాన్ని వలాస కేంద్రంలో అరెస్టు చేయటానికి తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం, ఖండిస్తున్నామని చెప్పారు. యూటీఎఫ్ రాష్ట్ర కోశాధికారి ఆర్. మోహనరావు, రాష్ట్ర కార్యదర్శి ఎస్ కిషోర్ కుమార్ మాట్లాడుతూ 2023 జూలై నుంచి రావాల్సిన 12వ పి.ఆర్.సి చైర్మన్‌ని 25 నెలలు పూర్తి కావస్తున్న ఇంత వరకు నియమించకపోవడం పట్ల ఈ ప్రభుత్వానికి ఉద్యోగ ఉపాధ్యాయుల పట్ల ఉన్న చిత్తశుద్ధిని తెలియజేస్తుందని విమర్శించారు. ఈ రణభేరి ప్రచార జాత సెప్టెంబర్ 25న గుంటూరు పట్టణంలో ముగుస్తుందని, అప్పటికి ప్రభుత్వం స్పందించుకుంటే అన్ని ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలను కలుపుకుని మరొక బి ఆర్ టి ఎస్ రోడ్డు ఉద్యమాన్ని పిలిపిస్తామని హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం బోధ నేతర కార్యక్రమాల నుంచి ఉపాధ్యాయులను తొలగించాలని,12వ పిఆర్ సి చైర్మన్ ని నియమించాలని డిమాండ్ చేశారు.

నందిగాంలో ...

విశాలాంధ్ర-నందిగాం: విద్యా రంగంలో ఉన్న స మస్యలను రాష్ట్ర ప్రభు త్వం పరిష్కరించడం లేదని అం దుకు నిరసనగా ఈ నెల 15నుంచి 19వరకు యూటీఎఫ్ రణ భేరి కార్యక్రమం చేపడు తోంది. అందులో భాగంగా ఆ శాఖ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్. వెంకటేశ్వర్లు నందిగాం జడ్పీ ఉన్నత పాఠశాలకి సోమవారం చేరుకోగా యూటిఎఫ్ జిల్లా కార్యదర్శి బాలక శంకరరావు ఆధ్వర్యంలో మండలానికి చెందిన పలువురు ఉపాధ్యా యులు ఆయనకు సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు.

నరసన్నపేటలో...

విశాలాంధ్ర- నరసన్నపేట: రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల రక్షణ కోసమే యుటిఎఫ్ ఆధ్వర్యంలో రణభేరి కార్యక్రమం నిర్వహి స్తున్నామ ని యుటిఎఫ్, రాష్ట్ర అధ్యక్షులు, ఎస్. వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం స్థానిక జమ్ము జంక్షన్ సమీపంలో రణభేరి ప్రచార జాత కార్యక్రమం డప్పు మ్రోగించడంతో ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు, వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రపంచ బ్యాంకు ఆర్థిక సహకారంతో సాల్ట్ పథకాన్ని తీసుకువచ్చి, విద్యారంగాన్ని రాష్ట్రవ్యాప్తంగా విచ్ఛిన్నం చేసిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి, ఎస్. కిషోర్ కుమార్, రాష్ట్ర కోశాధికారి, ఆర్. మోహన్ రావు, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు, ఎల్. బాబురావు, కార్యదర్శి, బమ్మిడి శ్రీరామ్మూర్తి, యుటిఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, చౌదరి రవీంద్ర, ఆర్. దమయంతి, జి.కోదండరాం, జిల్లా గౌరవ అధ్యక్షులు, కే. వైకుంఠ రావు, ప్రతినిధులు, దాలయ్య, ధనలక్ష్మి, రవికుమార్, జిల్లా జనవిజ్ఞాన వేదిక, రాష్ట్ర కార్యదర్శి, గిరిధర్ తదితరులు పాల్గొన్నారు.

ఏపీఎంపై గ్రీవెన్స్‌లో ఫిర్యాదు

విశాలాంధ్ర, కొత్తూరు. కొత్తూరు మండలంలో మహిళ మండల సమాఖ్యలో ఏపీఎం చేసిన అవినీ తి,అక్రమాలు, దౌర్జన్యాలపై మండల మరియు గ్రామ మహిళ సంఘం అధ్యక్షులు జిల్లా పరిషత్ కార్యాలయంలో సోమవారం జిల్లా కలెక్టర్ గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేసారు మండల మహిళా సమ ఖ్య ఏపీవో లలితకుమారిపై విచారణ జరిపి శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని గ్రీవెన్స్ లో కలె క్టర్ ను కొత్తూరు మహిళా సమాఖ్య సభ్యులు కోరారు

బారువ వైసీపీ అధ్యక్ష ఎన్నికపై నిరసన

విశాలాంధ్ర-సోంపేట: ఈ మండలం బారువ మేజర్ పంచాయతీలో ఇటీవల వైసీపీ నేత గు ర్రాల శ్రీను బారువ వైసీ పీ అధ్యక్షునిగా ప్రకటిం చు కోవడాన్ని ఆ గ్రామా నికి చెందిన టి.భాస్కం˜రావు, కర్రి సత్యం, బి.సోమరాజు, తదితరులు ఖండించారు. బారువ మేజర్ పంచాయతీ అధ్యక్ష ఎన్నికకు నోటిఫికేషన్ ఎవరి నుంచి జారీ చేయబడలేదని ఇటు వంటి పరిస్థితుల్లో అధ్యక్ష ఎన్నిక ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించారు. ఈ ఎన్నిక ఎట్టి పరిస్థితిలోను చెల్లదని అన్నారు. ఇటీవల సోంపేట పట్టణ వైసీపీలోను ఇదే విధమైన తిరుగుబాటు నెలకొన్న సంగతి తెల్సిందే. తాజాగా బారువలో వైసీపీ శ్రేణులు వర్గాలుగా విడిపోయి పట్టణ అధ్యక్షుడి ఎన్నిక విషయంలో రచ్చకెక్కడం గమనార్హం.

చెరువులో స్నానానికి దిగి విద్యార్థి మృతి

విశాలాంధ్ర-ఎచ్చెర్ల: మండలం బడేవానిపేట గ్రామానికి చెందిన బడి లోకేష్ (16) అనే విద్యార్థి గ్రామానికి సమీపంలోని ఓ చెరువులో స్నానా నికి దిగి ఈత రాకపోవడంతో ఆదివారం మృతిచెందాడు. గ్రామస్థులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కుప్పిలి మోడల్ స్కూల్/ కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం చదువుతున్న లోకేష్ ఆదివారం సెలవు కావడంతో స్నేహితులతో కలిసి ఆటాడేందుకు వెళ్లాడు. ఆ తర్వాత స్నానం చేసేందుకు సమీపంలోని అమ్మ చెరువు లోనికి తోటి స్నేహితుల కలిసి దిగాడు. ఈ క్రమంలో చెరువు లోపలికి వెళ్లిన లోకేష్ ఈత సరిగా రాకపోవడంతో బయటకు రాలేక మునిగి పోయి ప్రాణాలు కోల్పోయాడు. విద్యార్థి మృతి సమాచారం తెలుసుకున్న పోలీసులు సోమవారం ఉదయం గ్రామాన్ని సందర్శించి, మృతదేహాన్ని శ్రీకాకుళం సర్వజనాసుపత్రికి తరలించారు. ఎస్ఐ వి.సందీప్కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

జిల్లా కీర్తిని మరింత పెంచారు

ఫెన్సింగ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు రాజా

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: ఇటీవల పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో జరిగిన అండర్-17 విభాగం 11వ ఏపి ఇంటర్ డిస్ట్రిక్ట్ బాల,బాలికల చాంపియన్ షిప్ పోటీలలో సత్తా చాటిన శ్రీకాకుళం జిల్లా క్రీడాకారులకు అసోసియేషన్ అధ్యక్షులు బలభద్రుని రాజా ఇతర ప్రతినిధులు అభినందించారు. అండర్ -17 బాలికల విభాగంలో ఇప్పీ నుంచి డి.జోషిణి,టి.రోషితా,బి.బాలారాణి, సాబర్ నుంచి ఆమని,కవిత,తనూజా,శ్రీ సాత్వికలు బ్రాంజ్ మెడల్స్ ను సొంతం చేసుకున్నారు. మెడల్స్ సాధించిన వారికి టౌన్ హాల్ లోని స్కూల్ ఆఫ్ ఫెన్సింగ్ కేంద్రంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బలభద్రుని రాజా ఇతర ప్రతినిధులు ఆదివారం అభినందించారు. ఫెన్సింగ్ క్రీడాకారిణిలు మెడల్స్ సాధించేందుకు అవసరమైన శిక్షణ ఇచ్చిన కోచ్ లు హేమంత్ ఖాన్, రాహుల్ లకి అభినందనలు తెలిపారు. క్రీడాకారిణిలపై ప్రశంసల జల్లు కురిపించారు. భవిష్యత్ లో కూడా మెడల్స్ సాధించి శ్రీకాకుళం జిల్లాకి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా అధ్యక్షుడు బలభద్రుని రాజా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పి.డి, పి.ఇటిలు డి.భవానీ, యశోధ, అనితశ్రీ, పుష్పలత, భాగ్య, తులసీ, రాములమ్మ, రాహుల్ లతో పాటు అసోసియేషన్ కోచ్ లు జోగిపాటి వంశీ, హేమంత్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

కార్గో ఎయిర్ పోర్ట్‌పై కేంద్రమంత్రి మౌనం వీడాలి

వామపక్ష నాయకులు డిమాండ్

విశాలాంధ్ర-మందస: కార్గో ఎయిర్ పోర్ట్ పేరుతో ప్రజల ఆస్తులను కార్పొరేట్ కంపెనీ ఆస్తులుగా ఎందుకు మార్చడానికి పూనుకుంటున్నారని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు. రామ్మోహన్ నాయుడు మౌనం వీడి ప్రజలకు సమాధానం చెప్పాలని సిపిఐ జిల్లా కార్యదర్శి చాపర. వెంకట రమణ, సిపిఎం జిల్లా కార్యదర్శి మామిడి గోవిందరావు, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి తాండ్ర. ప్రకాష్ రావు, రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కోనారి .మోహన్ రావులు డిమాండ్ చేశారు. సోమవారం మందస మండలం బాహడపల్లిలో బలవంతపు భూసేకరణ ఆపాలని,కార్గో ఎయిర్ పోర్ట్ రద్దు చేయాలని కోరుతూ కార్గో ఎయిర్ పోర్ట్ వ్యతిరేక పోరాట కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు కొమర. వాసు ,జోగి.అప్పారావు ఆధ్వర్యంలో జరిగిన ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం జరిగిన సభలో వారు మాట్లాడుతూ కేంద్ర మంత్రి కార్పొరేట్ కంపెనీల పక్షాన ఉంటారా. ప్రజల పక్షాన ఉంటారా అని వారు ప్రశ్నించారు.కార్గో ఎయిర్ పోర్ట్ పేరుతో దోపిడీకి పాల్పడితే ప్రజల ప్రతిఘటన తప్పదని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. శ్రీకాకుళం జిల్లాలో ఒకవైపున అణువిద్యుత్ కేంద్రం మరొక వైపున వెన్నెల వలస థర్మల్ విద్యుత్ ప్లాంట్ ఇటు వైపున కార్గో ఎయిర్ పోర్ట్ పేరుతో శ్రీకాకుళం జిల్లా అని కార్పొరేట్ కంపెనీలకు ముక్క ముక్కలుగా అప్పజెప్పడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కోరుకుంటున్నాయని దీనికి వ్యతిరేకంగా ప్రజలు పోరాటాలకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమం లో వివిధ ప్రజా సంఘాల నాయకులు జీడిరై తు సంఘం జిల్లా కన్వీనర్ తెప్పల. అజయ్ కుమార్, కె .బాలాజీరావు, పోతనపల్లి కుసుమ, పొట్టి ధర్మారావు సర్పంచ్, హేమారావు చౌదరి ,సాలిన .జగన్ నాయకులు ,మామిడి .మల్లేష్, మామిడి. తులసయ్య, మామిడి .కృష్ణారావు, మామిడి. మాధవరావు, అందాల. మనమ్మ,సాలిన. సావిత్రమ్మ ,యం. తులసయ్య, దున్న .రామారావు, గణపతి, కే. రమేష్ రైతు కూలీ సంఘం నల్ల పరుశురాం, జి. బాలకృష్ణ, దాసరి .మోహన్ పాల్గొన్నారు

మోక్షగుండం సేవలు మరువలేనివి

విశాలాంధ్ర-కవిటి: ఇంజనీర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య సేవ లు మరువలేనివని ప్రిన్సిపాల్ పం డి బిందు మాధవి అన్నారు. ఈ మేరకు సోమవారం కవిటి మం డల కేంద్రంలో గల శ్రీ కళ్యాణి ఇంగ్లీష్ మీడియం పాఠశాల ఆవరణంలో ఇంజనీర్స్ డే సందర్భంగా మోక్షగుండం విశ్వేశ్వరయ్య జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి ప్రిన్సిపల్ పండి బిందుమాధవి, ఏవో రాణి ఆధ్వర్యంలో జ్యోతి ప్రజ్వలన చేసి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఉపాధ్యా యులు సంతోష్ విద్యార్థులకు మోక్షగుండం విశ్వేశ్వరయ్య ఇంజనీర్గా చేసిన సేవలు అతను యొక్క ఆలోచనలు విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఏఎంసి చైర్మన్ ను కలిసిన తొలుసూరుపల్లి టిడిపి నాయకులు

విశాలాంధ్ర-టెక్కలి: ఇటీవల కోటబొమ్మాళి మార్కెట్ చైర్మన్ గా నియమితులైన బాగాది శేషగిరిరావు ను సోమవారం తొలుసూరుపల్లి మాజీ ఎంపీటీసీ సభ్యులు నూక కనకారావు ఆధ్వర్యంలో నాయకులతో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో రైతులు పడుతున్న సమస్యలపై పోరాడుతూ విధిగా కృషి చేయాలని, రైతులకు ఎలాంటి లోటు లేకుండా చూసుకోవాలని శేషు కు కోరారు. ఈ కార్యక్రమంలో గూన మన్మధరావు, గూన వేణుగోపాలరావు, సత్తారు రవిబాబు, శిస్తు ప్రభాకర్ రావు, వమ్మవెల్లి నరసింహమూర్తి, చింతాడ శ్రీనివాసరావు, సిగిలిపల్లి మదన్ కుమార్, సత్తారు శశి, సత్తారు అశోక్ కుమార్, దుప్పల రాము పాల్గొన్నారు.

ఘనంగా హిందీ,ఇంజనీరింగ్ దినోత్సవం

విశాలాంధ్ర : ఎల్ఎన్పేట : లక్ష్మీ నర్సు పేట గ్రామంలో గల మోడల్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో హిందీ దినోత్సవం సెప్టెంబర్ 14 మరియు మోక్షగుండం విశ్వేశ్వ రయ్య జయంతి సెప్టెంబర్ 15 సందర్భంగా జాతీయ ఇంజనీరింగ్ దినోత్సవంను లయన్స్ క్లబ్ సర్వీస్ చైర్మన్ దివ్వాంగ ఉద్యోగ సంఘం రాష్ట్ర నాయకుడు సామాజిక వేత్త ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా కార్యదర్శి గురు దేవా భారతీ బుల్ ట్రస్ట్ ప్రతినిధి లయన్.డా.ఎం.ఆర్.మిశ్రో ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సామాజిక వేత్త మరియు హిందీ ఉపాధ్యాయులు పెద్దకోట వెంకట్రావు మరియు లక్ష్మీ నర్సు పేట మరియు పరిసర ప్రాంతాల్లో అనేక యంత్రాలు బాగుచేస్తూ పరిసర ప్రాంతాల్లో పేరొందిన మజ్జాపు సోమేశ్వరరావు లను దుశ్శాలు మరియు జ్ఞాపికలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు బి.రమాదేవి గ్రామ రెవెన్యూ అధికారి రమణమ్మ ఎడ్యుకేషన్ వెల్ఫేర్ అసిస్టెంట్ డి.ల క్ష్మీనారాయణ ఉపాధ్యాయులు ఎస్.రామారావు బీవి.లక్ష్మణరావు టి.ఉపేంద్ర మరియు విద్యార్థి -విద్యార్థినీలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వక్తలు హిందీ దినోత్సవం మరియు ఇంజనీరింగ్ దినోత్సవ విశిష్టత గూర్చి వివరించారు.

ఆదాయమే కాదు..ఔషధ గుణాలు కూడా ఎక్కువే..!

వెలుగు ఏపీఎం పైడి కూర్మా రావు

విశాలాంధ్ర-మందస: మండలం బాహాదపల్లి గ్రామ మహిళా రైతు సంఘంలో కొంతమంది సభ్యులు వారి కుటుంబ సభ్యుల సహకారంతో ప్రకృతి వ్యవసాయంలో భాగంగా అధిక ఆదాయంతో పాటు ఔషధ గుణాలు కలిగి ఉన్న డ్రాగన్ ఫ్రూట్స్ ను ఆర్గానిక్ పద్ధతిలో సహజ సిద్ధంగా పండించి మార్కెట్ చేస్తున్నట్లు వెలుగు ఐటిడిఎ అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ పైడి కూర్మారావు తెలిపారు. సోమవారం బాహాదపల్లిలో గల మహిళలు చేపట్టిన రొట్టెల బేకరీ, క్యాజు తయారీ మొదలగు వాటి పనితీరును పరిశీలిస్తూ, శివ సాయి సంఘం నుండి కర్రి పాపమ్మ అను మహిళా రైతు ఎంతో ప్రతిష్టాత్మకంగా ఆర్గానిక్ విధానంలో పండిస్తున్న డ్రాగన్ ఫ్రూట్స్ తోటను పరిశీలించారు. వారు ఎలాంటి ఎరువులు, క్రిమి సంహారక మందులు వాడకుండా, సహజ సిద్ధమైన కంపోస్టు ఎరువుతో పండించడాన్ని చూసి ఆనందం వ్యక్తపరిచారు. ఎలాంటి దీడిపీఎల బెడద లేకుండా గోమూత్రం బెల్లంతో తయారుచేసిన మిశ్రమాన్ని వినియోగించి అధిక ప్రయోజనం పొందుతున్నట్లు వివరించారు. ఈ పండ్లు కిలో 250 నుండి 300 రూపాయలు వరకు సెప్టెంబర్ మార్కెట్ తో పాటు పండించిన రైతుకు ఫోన్ ద్వారా కూడా ఆర్డర్లు వస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ కోఆర్డినేటర్లు మంగమ్మ ముఖలింగం, ఆర్గానిక్ రైతు కర్రి ధర్మారావు తో పాటు వి.వో.ఏ మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

కొత్తపల్లి పాఠశాలలో ఘనంగా జాతీయ హిందీ దినోత్సవం

విశాలాంధ్ర-మందస: మండలం కొత్తపల్లి ఉన్నత పాఠశాలలో సోమవారం జాతీయ హిందీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు కె.వేణుగోపాల్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థుల కోసం వక్తృత్వం, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక హిందీ ఉపాధ్యాయిని బేపల.పాపమ్మ ను సిబ్బంది కలిసి దుశ్శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు భాష యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. పోటీల్లో విజయం సాధించిన వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గణేశ్వరరావు, జి. భీమారావు, జానకమ్మ, లక్ష్మణరావు, అప్పారావు, చిత్రసేను, దామోదరం, గోపాలకృష్ణ, హరిక తదితరులు పాల్గొన్నారు.

తెలుగు రాష్ట్రంలో తెలుగులో చదువుకునే స్వేచ్ఛ లేకపోతే ఎలా?

ఎస్టీయు జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రమణ

విశాలాంధ్ర : ఎల్ఎన్పేట : ఒక విద్యార్థి ఏ మాధ్యమంలో చదువుకోవాలో అనే స్వేచ్ఛ ఆ విద్యార్థికి ఉండా లని ఒక ఏ ద్యార్థి ఏ భాషలో చదువుకోవాలో పాలకవర్గం నిర్ణయించడాన్ని కోవడం ఆ విద్యార్థి హక్కును కాలరాయడమేనని ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రమణ అన్నారు. ఆయన నేడు లక్ష్మీ నర్సుపేట మండలంలో దొంపాకబడమంగి, కవిటి,కొమ్ముపలస, బొద్దవలస, ధనుకువాడ, గొట్టిపల్లి, బసవరాజుపేట,రొటరి నగర్, తాయామాదపురం మొదలగు పాఠశాలలను సందర్శించి పాఠశాలలో విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొమ్ము వలస నందు ఉపాధ్యాయులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పెద్ద ఎత్తున టీచర్ పోస్టులను రీఆప్పోజ్ చేసి పోస్టులను తగ్గించుకుంటే కుట్రలో భాగంగా తెలుగు మీడియంని రద్దు చేశారని విద్యార్థులు, తల్లిదండ్రుల నుండి ఉపాధ్యాయుల నుండి మీడియం కొనసాగింపు పై ఎన్ని ప్రాతినిధ్యాలు చేసినా అప్పటి ప్రభుత్వం కనీసం పట్టించుకోలేదని కనీసం ప్రభుత్వం మారిన తర్వాత అయినా ప్రస్తుత కూటమి ప్రభుత్వం అయినా తెలుగు మీడియం పునరుద్ధరి స్తుందని ఎంతో నమ్మకంతో ఎదురుచూస్తున్న విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ఆశలు అడి యాసలు అయ్యాయని ప్రభుత్వం ఏర్పడి రెండో విద్యా సంవత్సరం గడుస్తున్నా గత విద్య సంవత్స రం లో కేవలం 10వ తరగతి విద్యార్థులకు పరీక్షలు రాయడానికి మాత్రమే తెలుగులో అవకాశం ఇచ్చారని తెలుగు మీడియంను పునరుద్ధరించ లేదని పోనీ ఈ విద్యాసంవత్సర ప్రారంభంలోనైనా తెలుగు మీడియం పునరుద్ధరణ కోసం గాని పదో తరగతి పరీక్షలు రాసే అంశంలో ఎలాంటి ప్రకటన చేయలేదని అసలు 2020 జాతీయ విద్యా విధానంలో మాతృభాషలను ప్రోత్సహించాలని కేంద్ర ప్రభుత్వం చెబుతుంటే కేంద్రంలోను ఇక్కడ జట్ ప్రభుత్వంలో భాగస్వాములుగా ఉన్న వీరు మాత్రం తెలుగు మీడియం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. సమావేశంలో మండల నాయకులు వి.రామకృష్ణ,ఎ.వెంకట్ ప్రధానోపాధ్యాయులు మరియు ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భక్తులకు మౌలిక సదుపాయాలు కల్పించండి

విశాలాంధ్ర-టెక్కలి: కోటబొమ్మాళిలో జరగబోతున్న రాష్ట్ర పండగ అయినటువంటి శ్రీ శ్రీ శ్రీ కొత్తమ్మతల్లి సంబరాలకు ఇతర రాష్ట్రాలు, జిల్లాల మరియు వివిధ ప్రాంతాల నుండి వస్తున్న భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సదుపాయాలు కల్పిస్తూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని సోమవారం బిజెపి స్వచ్ఛ భారత్ జిల్లా కన్వీనర్ ఆర్డీవో కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆర్డీఓ తో లింగరాజు మాట్లాడుతూ దర్శనం కొరకు క్యూలైన్లు ఏర్పాటు, ట్రాఫిక్, ఉచిత ప్రసాదం, మెడికల్ క్యాంప్, కల్యాణ విధి మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. యాత్రలో భాగంగా దుకాణదారులు పూజా సామాగ్రి, ఇతర సామాగ్రి అధిక రేట్లు కు అమ్మకాలు జరగకుండా చూసుకోవాలని, ట్రీ నిధి ఉచిత బస్సు సందర్భంగా మహిళలకు అధిక మొత్తంలో బస్సులు వచ్చే అవకాశం కల్పించాలని, భక్తుల రక్షణ కోసం కట్టుదిట్టమైన సిబ్బందిని ఏర్పాటు చేయాలని, వ్యాపారస్తులు యొక్క ఫ్లెక్సీలు నిషేధిస్తూ హిందూ ధర్మ యొక్క ధర్మాల ఆచారాలు భక్తి యొక్క విధి విధానాలు అమ్మవారి పై మనసు మళ్లించే విధంగా సూచనల బోర్డులు ఏర్పాటు చేయాలని, ఎప్పటికప్పుడు యాత్రలో పోలీస్ నిఘా ఉంచి తగు చర్యలు తీసుకోవాలని లింగరాజు కోరారు.

విద్యార్థులకు సంస్కృతిక యాత్ర ఎంతో ఉపయోగకరం

విశాలాంధ్ర-టెక్కలి: విద్యార్థులలో దేశభక్తి, ఐక్యత భావాలు పెంపొందించడానికి ఇతర రాష్ట్రాల సాంస్కృతిక వారసత్వాన్ని తెలుసుకోవడానికి ఈ యాత్ర ఎంతో ఉపయోగకరంగా నిలుస్తుందని ఐటమ్ కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి. నాగేశ్వరరావు అన్నారు. భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మక ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ కార్యక్రమంలో భాగంగా సెప్టెంబర్ 16, 17 తేదీలలో ఐటమ్ విద్యార్థులకు సంస్కృతిక యాత్రను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ యాత్రలో విద్యార్థులు ఒడిస్సా రాష్ట్రంలోని పూరి జగన్నాథ దేవాలయం, కోణార్క్ సూర్య దేవాలయం, భువనేశ్వర్ లోని చారిత్రక క్షేత్రాలు వంటి ముఖ్య ప్రదేశాలను సందర్శించనున్నారని తెలిపారు. ఈ సందర్భం ద్వారా విద్యార్థులు ఒడిస్సా యొక్క చరిత్ర సాంప్రదాయాలు కళా వైభవం సంస్కృతి మరియు వారసత్వాన్ని ప్రత్యక్షంగా అనుభవించే అవకాశం పొందుతారని అన్నారు. యాత్రకు బయలుదేరే విద్యార్థులకు కళాశాల డైరెక్టర్ నాగేశ్వరరావు ప్రిన్సిపల్ ఏ.ఎస్ శ్రీనివాసరావు ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో ఈబిఎస్బి నోడల్ అధికారి వి గోపాలకృష్ణ, ఈఈఈ అండ్ హెచ్ విభాగం అధ్యాపకులు ప్రసన్నలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

సమాజానికి ఉపయోగపడే పరిష్కారాలను రూపొందించాలి

- ఐతమ్ లో ఘనంగా ఇంజనీర్స్ డే వేడుకలు.
- ఐఐఐటి జిల్లా డైరెక్టర్ కెవిజిడి బాలాజీ.

విశాలాంధ్ర-టెక్కలి: సమాజానికి ఉపయోగపడే పరిష్కారాలను రూపొందించాలని ఐఐఐటి జిల్లా డైరెక్టర్ కెవిజిడి బాలాజీ పేర్కొన్నారు. మండలంలోని స్థానిక ఐతమ్ ఇంజనీరింగ్ కళాశాలలో భారతదేశ ప్రముఖ ఇంజనీర్ భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి ని పురస్కరించుకొని ఇంజనీర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న డైరెక్టర్ బాలాజీ, కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వివి నాగేశ్వరరావు కలిసి ఆయన విగ్రహానికి పూలమాలలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ మోక్షగుండం విశ్వేశ్వరయ్య క్రమశిక్షణ కృషి అవిశ్రాంత ప్రతిభ అన్నారు. ఇంజనీర్లు కేవలం ఉద్యోగ అవకాశాలకే పరిమితం కాకుండా సమాజానికి ఉపయోగపడే సాంకేతిక పరిష్కారాలు అందించాలని దేశ భవిష్యత్తు విద్యార్థుల ఆవిష్కరణాత్మక ఆలోచనలపై ఆధారపడి ఉందని వివరించారు. కళాశాల డైరెక్టర్ నాగేశ్వరరావు మాట్లాడుతూ భవిష్యత్తు సాంకేతిక పరిజ్ఞానంపై ఆధారపడి ఉందని, ప్రతి విద్యార్థి కొత్త ఆవిష్కరణ పై దృష్టిసారించి సమాజానికి ఉపయోగపడే పరిష్కారాలు రూపొందించాలని అన్నారు. ప్రిన్సిపల్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇంజనీర్స్ డే అనేది ఇంజనీర్ల కృషి నిర్మించుకోవడం మాత్రమే కాకుండా భవిష్యత్తు తరాలకు స్ఫూర్తినిచ్చే ఒక రోజని అన్నారు. అనంతరం జిల్లాస్థాయిలో డిప్లొమా విద్యార్థుల కోసం పోస్టర్ ప్రజెంటేషన్ పోటీలు ఇంజనీరింగ్ విద్యార్థుల కోసం ఐస్పైర్ సమ్మిట్ నిర్వహించారు. విద్యార్థులు వినూత్న ఆలోచనలతో ప్రాజెక్టులు మోడల్స్ ప్రదర్శించారు. పోటీలలో విజేతలైన విద్యార్థులకు ముఖ్య అతిథి బాలాజీ చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సివిల్ విభాగాధిపతి డాక్టర్ పి దినకర్, డి విష్ణుమూర్తి, అధ్యాపకులు ఎన్ఎస్ఎస్ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా హిందీ దివస్ వేడుకలు

విశాలాంధ్ర-మందస: మండలం జి. ఆర్ పురం ఉన్నత పాఠశాల ఆవరణలో సోమవారం హిందీ దివస్ వేడుకలు ప్రధానోపాధ్యాయులు శ్రీ కర్నేన రమణమూర్తి అధ్యక్షతలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హిందీ సహాయకులు శ్రీమతి వజ్జ నాగలీలను సన్మానించి ఆమె సేవలను కొనియాడారు.హిందీ భాష విశిష్టత ను జాతీయ, అంతర్జాతీయ ప్రాముఖ్యతను వక్తలు వివరించారు. కార్యక్రమంలో బి.వెంకట రావు పి. మోహన రావు, వి. మురళి, కె. పాపారావు, జయలక్ష్మి, జ్యోతి, రజితేంద్రతో పాటు గిరిబాబు, గణేష్, విశ్వనాథ్.మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

దుఖాణాలు తొలగింపునకు సహకరించండి :తహసిల్దార్

విశాలాంధ్ర-పలాస: కాశీబుగ్గ రైల్వే ఫ్లై ఓవర్ వంతెన నిర్మాణానికి సంబంధించి మంగళవారం దుకాణాలు తొలగించడం జరుగుతుందని అందుకు దుఖాణాల యాజమానులు సహకరించాలని పలాస తహసిల్దార్ టి. కళ్యాణచక్రవర్తి, కాశీబుగ్గ సి.ఐ.పి.సూర్యనారాయణ కోరారు, కాశీబుగ్గ రైల్వే వంతెన నిర్మాణ స్థలంలో ఉన్న దుఖాణాల యాజమానులతో సోమవారం వారు సమావేశం నిర్వహించారు. అనంతరం దుఖాణాల వద్దకు వెళ్లి సుమారు 70 దుఖాణాలకు సంభందించిన విద్యుత్ కనెక్షన్లను తొలగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు ఆర్.ఓ.బి. పనులు వేగవంతం చేసేందుకు భాగంగా దుఖాణాలు తొలగించి ఆక్కడ స్థలం చదునుచేసి సంభందిత కాంట్రాక్టర్లు అప్పగించడం జరుగుతుందన్నారు. దీనికి దుఖాణాలు యాజమానులు అంతా సహకరించి కాశీబుగ్గ ఫ్లై ఓవర్ వంతెన త్వరతగతిన పూర్తి చేయడానికి సహకరించాలని వీరు కోరారు.

ఆర్టీసీలో తగ్గిన మగ ప్రయాణకుల సంఖ్య

విశాలాంధ్ర కొత్తూరు.. ఏపిఎస్ ఆర్టీసీ బస్ ల్లో మహిళాలకు ఉచిత ప్రయాణాన్ని ప్రభుత్వం ప్రకటించి నెల రోజులు అయ్యింది ఈ నెలరోజుల్లో రోజు రోజుకు మహిళా ప్రయాణికులు సంఖ్య పెరుగుతుంద గా అన్ని వాళ్ళే మాకెందుకు లే అన్నట్లు మగ వారు తమ ప్రయాణాలను తగ్గించు కున్నారు స్త్రీ శక్తి పథకం ఆర్టీసీ బస్సుల్లో మహిళా లు కు ఉచిత ప్రయాణం అమలుకు ముందు మహిళా, మగ వారు ప్రయాణాలు అటు. ఇటుగా 40.60 నిష్పత్తిలో ఉండగా తాజాగా విన్నును ఏపిఎస్ ఆర్టీసీ మహిళా ల ఉచిత ప్రయాణాల వివరాలు విడుదల చేసింది మహిళాలు 67 శాతం ప్రయాణించగా. మగ వారు 33.శాతం ఆర్టీసీ బస్సు ల్లో (నెల రోజుల్లో) ప్రయాణాలు సాగిస్తూ న్నారు అని తేలింది

నేటి యువత నైపుణ్యాన్ని అభివృద్ధి చేసుకోవాలి

ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి

విశాలాంధ్ర - నరసన్నపేట: నేటి యువత తమ కోరుకున్న రం గాల్లో నైపుణ్యాన్ని అభివృద్ధి చేసు కోవాలని ఎమ్మెల్యే బగ్గు రమణ మూర్తి అన్నారు. సోమవారం స్థానిక పద్మావతి డిగ్రీ కళాశాలలో ఏర్పాటుచేసిన స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఎ మ్మెల్యే రమణమూర్తి మాట్లాడుతూ యువత ప్రభుత్వ ఉద్యోగాలపై ఆధారపడకుండా, తాము కోరుకున్న రంగాల్లో ఉద్యోగ అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. కూటమి ప్రభుత్వం నిరుద్యోగ యువతకు అవకా శం కల్పించిన స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలలో భాగస్వాములై, భవిష్య త్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేజ ర్ పంచాయతీ వైస్ సర్పంచ్, సాసుపల్లి కృష్ణబాబు, టిడిపి నాయకులు, శిమ్మ చంద్రశేఖర్, కింజరాపు రామారావు, అడపా చంద్రశేఖర్, పాగోటి అప్పలనాయుడు, జెవర శివకుమార్, రావాడ గణపతి రావు, బకతల గోపి, పద్మావతి డిగ్రీ కళాశాల డైరెక్టర్, సిహెచ్ దుర్గాప్రసాద్, పాగోటి రామచంద్ర రావు, విద్యార్థులు పాల్గొన్నారు.

మోక్షగుండంను ఆదర్శంగా తీసుకోవాలి

విశాలాంధ్ర-ఎచ్చెర్ల: మోక్షగుండం విశ్వేశ్వరయ్యను ఆదర్శంగా తీసుకుని యువ ఇంజినీర్లు తమ భవితను బాటలు వేసుకోవాలని ఆర్జీయు నూజివీడు శ్రీకాకుళం క్యాంపస్ డైరెక్టర్ డాక్టర్ కేవీజీడీ బాలాజీ అన్నారు. శ్రీకాకుళం క్యాంపస్-2లో సోమవారం ఇంజనీర్స్ డే సం దర్భంగా మోక్షగుండం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ యూనివర్సిటీలో, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, శ్రీశివాని, శ్రీ వెంకటేశ్వర ఇంజినీరింగ్ కళాశాలల్లో ఘనంగా ఇంజినీర్స్ డేను నిర్వహించారు. ఈ సందర్భంగా మోక్షగుండం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

భాషా సాహితీ శిఖరం రోణంకి

- బీఆర్ ఏయూ వీసీ ప్రొఫెసర్ కేఆర్ రజని

విశాలాంధ్ర-ఎచ్చెర్ల: అధ్యాపకునిగా, అనువాదకునిగా, రచయితగా పేరొందిన ఆచార్య రోణంకి అప్పలస్వామి భాషా సాహితీ శిఖరమని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ కేఆర్ రజని అన్నారు. బీఆర్ఏయూలో తెలుగు అధ్యయన శాఖ, చిరుకుపల్లి చంద్ర కళ స్మారక వేదిక (శ్రీకాకుళం) ఆధ్వర్యంలో సోమవా రం రోణంకి అప్పలస్వామి జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ మె మాట్లాడుతూ బహు భాషావేత్త అయిన రోణంకి ఈ జిల్లాలో పుట్టడం ఎంతో గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో ఏయూ ఆంగ్ల విభాగం పూర్వ ఆచార్యులు డాక్టర్ వీసీ సుధీర్, ప్రముఖ శిల్పి దివిలి అప్పారావు, ప్రముఖ రచయిత అట్టాడ అప్పలనాయుడు, చిరుకుపల్లి చంద్రకళ స్మారక వేదిక కన్వీనర్ సీహెచ్.ప్రభాకరరావు మాట్లాడుతూ భాషా సాహిత్యంలో రోణం కి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి.అడ్డయ్య, ఏపీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొప్పల భానుమూర్తి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రోణంకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఎస్వీజే విద్యార్థులు ప్రతిభ

విశాలాంధ్ర-కవిటి: కవిటి మండలం కేంద్రంలోని ఎస్వీజే విద్యార్థులు శ్రీకాకుళంలో జరిగిన అథ్లెటిక్స్ పోటీలలో సత్తాచాటారు. శ్రీకాకుళంలో ఆదివారం జరిగిన పోటీల్లో ఎస్వీజే విద్యార్థులు కె.శిరీష (డిగ్రీ రెండవ సంవత్సరం) 1500 మీటర్ పరుగులో ద్వితీయస్థానం, కె.వినిషా (8వ తరగతి) హైజంప్లో ద్వితీయస్థానం, జి శివశాలి (10వ తరగతి) లాంగ్ జంప్లో ద్వితీయ స్థానం, ఎన్ తిరుపతి (10వ తరగతి) 500 మీటర్ల వాక్ లో ప్రథమస్థానంలో నిలిచారు. వీరు త్వరలో విజయవాడలో జరిగబోయే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వారితో పాటు పీఈటీ ముకుందరావు పాఠశాల వద్ద జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఎస్ వి జె మేనేజ్మెంట్ వివిధ ప్రసాదరావు, బి. రూప్సి, డిగ్రీ ప్రిన్సిపాల్ ఎం.భాస్కరరావు, హై స్కూల్ హెచ్ఎం వి జగ్గారావు, అధ్యాపక, ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.

ఉపాధ్యాయులను బోధనకే వినియోగించాలి

విశాలాంధ్ర-సోంపేట: ప్రభుత్వ ఉపాధ్యాయులను బోధనకే పరిమితం చేయాలని స్థానిక ఏపీటీఎఫ్ ఉపాధ్యాయులు కోరారు. ఏపీటీఎఫ్ ఉపాధ్యాయుల సమస్యలపై వారం రోజుల పాటు నిరసన కార్యక్రమాలు చేపడుతున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా సోమవారం తహశీల్దార్ అప్పలస్వామికి వినతి పత్రాన్ని అందజేశారు. ఇతరత్రా విధులకు ఉపాధ్యాయులను వినియోగించడం వలన విద్యాప్రమాణాలు దెబ్బతింటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిటిఎఫ్ ప్రతినిధులు జి.భీమారావు, ఎస్.చాణక్య, జి.రాజేష్, బి.శ్రీరామ్మూర్తి, ఎ.ఢిల్లీరావు, కిరణ్కుమార్, సుందరరావు, తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ సమస్యలు పరిష్కరించండి

విశాలాంధ్ర-సోంపేట/కంచిలి: కంచిలి మండలం పెద్దశ్రీరాంపురం గ్రామపంచాయతీలో రెవెన్యూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని మండల టీడీపీ అధ్యక్షుడు మాదిన రామారావు జిల్లా కలెక్టర్ గ్రీవెన్స్ లో విజ్ఞప్తి చేశారు. అలాగే తల్లికి వందనం పథకం పెండింగ్ లబ్ధిదారులకు వెంటనే న్యాయం చేయాలని కోరారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం

మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ విఠల్

విశాలాంధ్ర-పలాస: క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ పీరు కట్ల విఠల్ అన్నారు. సోమవారం పలాస మండలం బొడ్డపాడు క్రీడామైదానంలో స్కూల్ గేమ్ ఫెడరేషన్ డివిజన్ స్థాయి క్రీడాకారులను ఎంపికను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలపై శ్రద్ధ చూపాలన్నారు. విద్యార్థి దశలో క్రీడలను అలవాటుగా అలవరుచుకుంటే ఆరోగ్యంతో పాటు ఉల్లాసం కలుగుతుందని, దీనితో క్రీడలలో రాణించడంతో పాటు చదువుపై ఏకాగ్రత ఏర్పడుతుందన్నారు. క్రీడలలో రాణించిన విద్యార్థులు నేడు ఎంతో మంది ఉన్నత స్థాయిలో ఉన్నారన్నారు. ప్రభుత్వాలు కూడా క్రీడాకారులకు ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించి ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. డివిజన్ స్థాయి క్రీడా ఎంపికలకు నందిగాం నుండి ఇచ్ఛాపురం వరకు సుమారు 500 మంది మండల స్థాయిలో ఎంపికైన క్రీడాకారులు హాజరయ్యారు. వారికి బొడ్డపాడు క్రీడామైదానంలో కబడ్డీ, పోటీలకు అండర్ 14-17 విభాగాలలో స్త్రీ, పురుష జట్లుకు కబడ్డీకి సంబంధించి ఒక్కో జట్టుకు పది మంది క్రీడాకారులు చెప్పున్న 40 మందికి ఎంపిక చేశారు. చెస్ క్రీడకు సంబంధించి 20 మందిని ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత అధ్యక్షులు కిక్కిరి ఢిల్లీరావు, సర్పంచ్ తామాడ మధన్, మాజీ సర్పంచ్ తామాడ త్రిలోచనరావు, మండల టిడిపి అధ్యక్షులు కుత్తుమ లక్ష్మణకుమార్, ప్రధానోపాధ్యాయులు వీర్రాజు, పి.డి.లు తవిటయ్య, వద్దులోచనరావు, రామారావు, చంద్రశేఖర్, గణేష్, రమేష్, మధు, గీత, తదితరులు పాల్గొన్నారు.

పాడి పరిశ్రమ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి : ఎమ్మెల్యే బగ్గు

విశాలాంధ్ర - పోలాకి : గాలికుంటు వ్యాధి నివారణకు పాడి రైతులకు ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని స్థానిక ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ఉచిత పశువులకు వాతావరణం మార్పులు కారణంగా గాలికుంటు వ్యాధి వ్యాపించే అవకాశం ఉందని ఈ వ్యాధి సోకితే దాని నివారించేందుకు ఎన్నో ఇబ్బందులు వడవలసిన పరిస్థితి వస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. మండలంలో కత్తిరివానిపేట గ్రామంలో పశువ్యాధి నియంత్రణ పథకంలో భాగంగా పశువులకు టీకాలు అందించారు. ప్రభుత్వం వీటిని ఉచితంగానే అందజేస్తుందని ఆయా రైతులు పాడిపశువులకు వ్యాధి నిరోధక టీకాలు వేయించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారులు బి వర్షప్రియ అప్పలసూరి , ఓంకార్ మల్లేశ్వరరావు మరియు పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

231 పశువులకు గాలికుంటు నివారణ టీకాలు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: మండలంలోగల నిమ్మాడ, నారాయణవలస తదితర గ్రామంలో గల 231 పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను సోమవారం పశువైద్యాధికారులు డాక్టర్ లఖినేని కిరణ్కుమార్, ఎం. ప్రత్యూషలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో 12.100 గాలికుంటు నివారణ టీకాలు వచ్చాయని తెలిపారు. అలాగే గాలికుంటు వ్యాధి సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు , వ్యాధి సంక్రమిస్తే తీసుకోవాల్సిన నివారణ చర్యలను వారు వివరించారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధకశాఖ సిబ్బంది కె. ఆనందరావు, రాంబాబు, శంకర్, భాస్కరరావు, ఫణి, ప్రసాద్, రామక్రిష్ణ, శ్రీకర్ తదితరులు పాల్గొన్నారు.

దూకులపాడులో ఘనంగా నిర్వహించిన హిందీ దివస్

విశాలాంధ్ర- నరసన్నపేట: మండలంలోని దూకులపాడు గ్రామంలోని ఎంపీయుపి పాఠశాలలో సోమవారం హిందీ దివస్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, కెవిరమణయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు హిందీలో బి ఎల్ ఎం ప్రదర్శన, తెలుగులో తెనాలి రామకృష్ణుడు నాటిక నిర్వహించారు. అనంతరం పాఠశాల హిందీ ఉపాధ్యాయురాలు, హజీరా బాను బేగంను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, అప్పలనాయుడు, ప్రభావతి, కల్పన, త్రినాధరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

కొత్తమ్మతల్లి హుండీ ఆదాయం రూ.4.91 లక్షలు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: స్థానిక శ్రీ కొత్తమ్మతల్లి ఆలయ ప్రాంగణంలో గల 5 ధర్మహుండీలను 85 రోజులకుగాను లెక్కించగా రూ. 4,91,802లు ఆదాయం వచ్చిందని కొత్తమ్మతల్లి ఆలయ కార్యనిర్వాహణాధికారి వాకచర్ల రాధాకృష్ణ సోమవారం తెలిపారు. రాయలవలస ఈ.వో జి.గురునాధరావు ఆధ్వర్యంలో ఈ హుండీల లెక్కింపు నిర్వహించామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయకమిటీ చైర్మన్ కోరాడ గోవిందరావు, గ్రామ పెద్దలు కోరాడ చిన్న గోవిందరావు, కమిటి సభ్యులు, దేవాదాయ సిబ్బంది, యూనియన్బ్యాంక్ సిబ్బంది, స్థానిక పోలీసులు, పాల్గొన్నారు.

బోరు మరమ్మతులు చేపట్టండి

విశాలాంధ్ర-పలాస: పలాస కాశీబుగ్గ ము న్సిపాలిటీ 10వ వార్డు కోవెల వీధిలో గల బోరు మర మ్మ తులకు గురైం ది. గత నాలుగు నెలలుగా బోరు చెడిపోయిన బా గు చేసే నాధుడే కరువయ్యారు. ఈ విషయం అధి కారుల దృష్టికి తీసుకు వెళ్లేందుకు ఇంత వ రకు ఎవరు ముందుకు రాలేదు. ఈ బోరు కు ఒక చరిత్ర ఉంది. ఎంతో ప్రాము ఖ్యత గల శ్రీకాశీ విశ్వేశ్వర ఆలయం దగ్గర ఉన్న బోరు నీళ్లను భక్తు లు వినియోగించేవారు. అలాగే వేసవి కాలంలో డెంకి వీధి, కోవెల వీధి, కొండి వీధి ప్రజలకు అవస రమైన నీరు కోసం ఈ బోరు మీదే ఆధారపడుతుండేవారు. ఎంతో

మంది దాహార్తిని తీర్చే బోరు మర మ్మతులకు గురై శిధిలా వస్థకు చేరుకునే పరిస్థితి నెలకొంది. ఇప్ప టికైనా అధికారులు స్పందించి ఈ బోరు మరమ్మతులు చేపట్టి వినియోగంలోకి తేవాలని ఆయా వీధి ప్రజలు కోరుతున్నారు. కాగా కాశీబుగ్గ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు వెళ్లే రహదారిలో ఇటీవల రోడ్డు మధ్యనే కొత్త బోర్లు అధికారులు తవ్వేశారు. ఆ ప్రాంతంలో ఇప్పటికే మీసేవ కేంద్రం.. హై స్కూల్ గేటు ముందు పవర్ బోర్డ్ లు రెండు బోర్లు ఉండగా మరో పూర్ణం ఆ ప్రాంతంలోనే వేయడం అధికారుల నిర్వాకం. ప్రస్తుతం కొత్తగా వేసిన బో రు నివాస ప్రాంతాల్లో లేకపోవడం గుడి ఎదురుగా వేయడం చర్చనీయాంశమవుతుంది. మున్సి పాలిటీలో ఎన్నో బోర్లు మరమ్మతులకు గురై ఎదురు చూస్తుండగా వాటిని పట్టించుకోకుండా ప్రజా ధనం వృధా చేస్తున్నారని పలువురు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రజల అవసరాలను గుర్తించి ఆ ప్రాంతంలో బోర్లు వేయాలని పలువురు పేర్కొంటున్నారు.

పీజీఆర్ఎస్‌లో 13దరఖాస్తుల స్వీకరణ

విశాలాంధ్ర-పలాస: పలాస-కాశీబుగ్గ మున్సిపల్ కార్యా లయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జనన,మరణ ధ్రువ ప త్రాలు, వీధి దీపాల మరమ్మతులు, వంటిపలు సమస్య లపై మొత్తం 13దరఖాస్తులు వచ్చాయని మున్సిపల్ కమిషనర్ నడిపిన రామారావు తెలిపారు. సోమవారం మున్సిపల్ కార్యాలయం ఆవరణలో గ్రీవెన్స్ నిర్వహిం చారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా టిడ్కో ఇండ్ల కొరకు ఉన్న సమస్యలు పై ప్రజలు ఆందోళన చెందవలసిన అవసరం లేదని ఈ విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉందని, ప్రభుత్వం నుండి తగిన మార్గ దర్శకాలు వచ్చిన వెంటనే టిడ్కో ఇండ్ల దరఖాస్తులు పరిష్క రించడం జరుగుతుంది అని కమిష నర్ రామారావు తెలిపారు. గ్రీవెన్స్‌లో టిట్కో ఇల్లు మంజూరు కొరకు మూడు, మరణ ధ్రువపత్రాల కొరకు మూడు, జనన ధ్రువపత్రాల కొరకు ఐదు, వీధి దీపాల మర మ్మతుల కోసం రెండు దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని త్వరలో వీటిని పరిష్కరిస్తామని తెలిపారు.

రాష్ట్రస్థాయి నృత్య ప్రదర్శనలలో భవిత చిన్నారుల ప్రతిభ

విశాలాంధ్ర-ఆమదాలవలస: టీటీడీ సౌజన్యంతో రాయలసీమ రంగస్థలం తిరుపతి వారి నేతృత్వం లో శ్రీకృష్ణదేవరాయ కళా దర్బార్ 35వ వార్షిక స్వర్ణోత్సవ నృత్య కళోత్సవాలు తిరుపతిలో ఈ నెల 12 నుంచి 14 వ తేది వరకు మూడు రోజులు పా టు వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా నిర్వ హించిన రాష్ట్రస్థాయి కూచిపూడి భరతనాట్యం పోటీలలో పట్టణంలోని భవిత పాఠశాలకు చెంది న మూడవ తరగతి చిన్నారి తమ్మినేని భూమిక ఏడవ తరగతికి చెందిన మెట్ట నేహా 9వ తరగతికి చెందిన తమ్మినేని సాత్విక డబ్బీర్ జస్మిత తమ ప్రతిభతో పలు ప్రతిభ అవార్డులు గెల్చుకు న్నారు. ఇంతకుముందు ఈ విద్యార్థులు ఉత్తరాంధ్ర స్థాయిలో తమ నృత్య ప్రదర్శనలో రాణించి తిరుపతిలో జరిగిన రాష్ట్ర పోటీల్లో కూడా పలు స్థానాల్లో గెలిచారు. వీరికి శ్రీకృష్ణదేవరాయ కళా ధర్బార్ అవా ర్డుతో సత్కరించారు. ఈ సందర్భంగా వీరిని పాఠశాల కరస్పాండెంట్ సువ్వారి మురళీ ధర్‌రావు, డైరెక్టర్ సువ్వారి సునీత, హెచ్ఎం కిల్లి వెంకటేశ్వరరావు, ఇతర ఉపాధ్యాయులు తల్లిదం డ్రులు అభి నందించారు. భవిష్యత్తులో మరింతగా రాణించాలని ఆకాంక్షించారు.

ఫీల్డ్ అసిస్టెంట్ కుటుంబానికి రూ.10వేలు ఆర్థిక సాయం

విశాలాంధ్ర-మెలియపుట్టి: విధుల నిర్వహణ న మయంలో వచ్చే సమస్యలతో పాటు జీతాల పెం పుదల, ఉద్యోగ భద్రత తదితర వాటి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లి సంగటితంగా పోరాడి వాటిని పరిష్కారం చేసుకోవడంతో పా టు వ్యక్తిగత జీవితంలో సైతం క్షేత్ర సహాయ కులకు ఎక్కడ, ఎవరికి, ఏరకమైన సమస్య వ చ్చిన తామంతా ఒకటేనని, సంఘటనగా ముం దుకు సాగుతామని ముందుకు వెళ్తున్న క్రమంలో ముక్తాపురం క్షేత్ర సహాయకురాలు భర్త సవరరాజు మృతి చెందడంతో తమంత ఉన్నామని భరోసా ఇస్తూ ఆ కుటుంబానికి వారంతా కలిసి పదివేల రూపాయలు ఆర్థిక సహకారం అందించే సంఘటన మెలియాపుట్టి మండలంలో చోటు చేసుకుంది. దీనికి సంబంధించి వివరాల్లోకి వెళితే మెలియాపుట్టి మండలం, ముక్తాపురం గ్రామపంచాయతీలో ఉపాధి హామీ పథకం క్షేత్ర సహాయకులుగా పని చేస్తున్న సవర స్వర్ణకుమారి భర్త సవర రాజు (35) ఇటీవల కాలంలో అనారోగ్యానికి గురై సోమవా రం నాడు మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు ద్వా రా తెలుస్తుంది. అయితే క్షేత్ర సహాయకుల సంఘం నుంచి మృతుని భార్య స్వర్ణకుమారికి 10 వేల రూపాయలు వారి గ్రామం వద్ద వారు ఆర్థిక సహాయం అందించారు. రాజు అనారోగ్య సమయంలో సైతం మాకు తోచిన సహాయాన్ని ఇటీవల కాలం సహకారం అందించామన్నారు. ఉపాధి హామీ పథకం క్షేత్ర సహాయకులు అందరు స్వర్ణకు మారి కుటుంబానికి అండగా ఉంటామని క్షేత్ర సహా యకులు తిరుపతిరావు, సింహాచలం, చాణిక్య, శేషగిరి, శ్రీనివాసరావు తదితరులు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ధైర్యం అందించారు.

పార్టీ ప్రతిష్టతకు కలసికట్టుగా పని చేద్దాం

విశాలాంధ్ర-ఆమదాలవలస: ఆమదా లవలస నియోజకవర్గం పార్టీ ప్రతిష్టతకు అంతా కలిసి పనిచేద్దామని నియోజకవర్గ వైఎస్ఆర్సిపి కన్వీనర్ డాక్టర్ చింతాడ రవి కుమార్ అన్నారు. ఇటీవల పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి నియో జకవర్గ పరిధిలోని పలువురికి పార్టీ అనుబంధ సంస్థల ప్రతినిధులుగా పదవులు అందిం చిన నేపథ్యంలో వైసీపీ కార్యాలయంలో ఆదివారం వారిని అభినందించి మాట్లాడారు. పార్టీలో ప్రతి ఒక్కరం కార్యకర్తల మేనని తర తమ భేదం లేకుండా పార్టీ బలోపేతానికి కలసి కట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. రానున్న ఎన్ని కల్లో తిరిగి ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డిని నియమిం చడమె ప్రధాన లక్ష్యంగా పని చేయాలని అన్నారు. ఇటీవల నియమించిన పదవులలో రాష్ట్ర పంచాయతీరాజ్ జనరల్ సెక్రెటరీగా గురుగుబెల్లి శ్రీనివాసరావు, పబ్లిసిటీ వింగ్ సెక్ర టరీగా తమ్మినేని మురళి, యూత్ వింగ్ సెక్రెటరీగా పృథ్వీ రాజ్, మున్సిపల్ వింగ్ సెక్రటరీగా మున్సిపల్ వింగ్ సెక్రటరీగా సంపద రావు రామారావు, ముద్దాడి ఈశ్వరరావు, ఉమా శంకర్, నర్సింగ్ రావు తదితరులను సన్మానించి సత్క రించారు.

ఉపాధ్యాయులుగా ఎంపికైన మోడల్ స్కూల్ పూర్వ విద్యార్థులు

విశాలాంధ్ర-రణస్థలం: ప్రభుత్వ ఆదర్శపాఠశాల మోడ ల్ స్కూల్ కొండములగాం నందు విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థులు ముగ్గురు ఉపాధ్యా యులుగా డి.ఎస్. సి -2025 నందు ఎంపిక అయ్యా రు. వీరిలో పిట్ట. గణేష్ స్కూల్ అసిస్టెంట్ (ఫిజికల్ సై న్స్), టి. పావని స్కూల్ అసిస్టెంట్ (బయాజి కల్ సై న్స్), ఎం. సౌజన్య ఎస్.జి.టిలుగా ఎంపికైనట్లు తెలిసి ప్రిన్సిపాల్ పి. శ్రీధర్ ఆనందం వ్యక్తం చేశారు. మీరం తా మంచి విద్యను మీ విద్యార్థులకు అందించి మీరు మీ ఉద్యోగంలో మరింత ఉన్నత శిఖరాలు అధిరోహించాలని తెలియజేసారు.వీరి ఉన్నతికి కారణ మైన అప్పటి ఉపాధ్యాయులకు, పాఠశాల ఎప్పటికి ఋణపడి ఉంటుందని ప్రిన్సిపాల్ తెలిపారు.

ధరఖాస్తులు ఆహ్వానం

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం :స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఒరియా అతిధి అధ్యాపకునిగా పని చేయడానికి ఆశక్తి కల్గిన అభ్యర్థులు ఈ నెల 20సరికి ధరఖాస్తు సమర్పించాలని ప్రిన్సిపల్ కె. శ్రీనివాసరావు అన్నారు. 55శాతం మార్కులతో ఎం.ఏ ఒరియా భాష ఉత్తీర్ణులు ధరఖాస్తులు చేయవచ్చని, నెట్ పి.హెచ్.డి కల్గిన వారికి ప్రాధాన్యత ఉంటుందని, 22వ తేదీన ఉదయం పది గంటలకు మౌఖిక పరీక్ష ఉంటుందని ప్రన్సిపల్ తెలిపారు.

చింతాడ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ స్పీకర్ తమ్మినేని

విశాలాంధ్ర-టెక్కలి: ఇటీవల వైసిపి నాయకులు చింతాడ గణపతి మాతృమూర్తి కూర్మమ్మ మృతి చెందిన విషయం తెలుసుకొని మాజీ స్పీకర్ జిల్లా పార్లమెంట్ సమన్వాయకర్త తమ్మినేని సీతారాం సోమ వారం ఆ కుటుంబాన్ని తన స్వగ్రామంలో కలిసి పరామ ర్శించారు. ఆమె చిత్రపటానికి పూలు వేసి తన ప్రగడ సానుభూతిని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు వైసీపీ యువ నాయకు లు తమ్మినేని చిరంజీవి, రాష్ట్ర బూత్ కమిటీ కార్యదర్శి అల్లం శెట్టి ఉమామహేశ్వరరావు, వైసిపి నాయకులు, మరియు చింతాడ కుటుంబ సభ్యులు ఉన్నారు.

గ్రామాల్లో వైద్యశిబిరాలు

విశాలాంధ్ర-హిరమండలం: సోమవారం హిర మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రపరిది లోని కిట్టలాపాడు పంచాయతీ లోని విప్పగూడ, పూను పేట, అంతకాపల్లి తదితర గ్రామాల్లో హిరమం డలం పిహెచ్‌సి వైద్యాధికారి పీ సాయికుమార్ నేతృత్వం లో వైద్య శిబిరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యా ధికారి పీ సాయి కుమార్ గ్రామాల్లో ని ప్రజలు కు రక్త పరీక్షలు వైద్య సలహాలు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమగు మందులను అందించారు. ప్రతీ ఒక్కరూ వ్యక్తి గత పరిశుభ్రత పాటించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కాచే వేడి నీటి నిత్రాగాలని పౌష్టికాహారం బుజించాలని, ఏచిన్న అనారోగ్యం వచ్చిన ఆరోగ్య సిబ్బందిని పీ హెచ్ సి ని సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పీ హెచ్ ఎన్ పి ఆదిలక్ష్మి, ఎం ఎల్ హెచ్ పీ వినీత, హెల్త్ అసిస్టెంట్ వి రాజు, ఎ ఎన్ ఎం లక్ష్మి, ఆశ కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

మానవ కర్తవ్య దినోత్సవాన్ని ప్రకటించాలి

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : జె.సి.ఐ వీక్ 2025లో భాగంగా సోమవారం స్థానిక జె.సి.ఐ అధ్యక్షుడు కాళ్ళ జయదేవ్ ఆధ్వ ర్యంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిం చారు. యువత స్వరాలతో రిల్స్, పోస్టర్లు రూపొందించి ప్రజల కర్తవ్యాలపై అవగా హన కల్పించారు. జులై 10ని అంతర్జాతీ య మానవ కర్తవ్య దినోత్సవంగా ప్రకటిం చాలనే డిమాండ్‌తో సంతకాల సేకరణ జరిపారు. పలువురు స్థానికులను జె.సి.ఐ సభ్యత్వాల కోసం అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు టి.షణ్ముఖ్, వెచ్చా వాసవి, మోహన్ వెంకటేష్, శిరీష, మట్టా శ్రీనివాస్, ఆర్. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.